రాగం: హరికాంభోజి

తాళం: తిశ్ర ఆది

ఇందరికి నభయంబులిచ్చుచేయి
కందువగు మంచి బంగారుచేయి

1. వెలలేని వేదములు వెదికితెచ్చినచేయి
చిలుకు గుబ్బలికింద జేర్చుచేయి
కలికియగు భూకాంత గౌగిలించినచేయి
వలసైన కొనగోళ్ళవాడిచేయి

2. తనివోక బలిచేత దానమడిగినచేయి
వొనరంగ భూదాన మొసగుచేయి
మొనసి జలనిధి యమ్ముమొనకు దెచ్చినచేయి
యెనయ నాగేలు ధరియించుచేయి

3. పురసతుల మానముల పొల్లజేసినచేయి
తురగంబు బరపెడి దొడ్డచేయి